# గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి

బూర్గంపాడు పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



2లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 29 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 10



- మెడికల్ అన్ ఫిట్ లపై అనుమానాలు ఎన్నో?
- ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఫిట్?
- ఫిట్ గా ఉన్నవారు అన్ ఫిట్?
- మరల మెడికల్ బోర్డుకు దరఖాస్తుకు అవకాశం లేని వైనం!
- ఓ కార్మికుడి ఆరోగ్య సమస్యలు ఉన్న ఫిట్?
- ఉన్నతాదికారులు స్పందించరూ!

# అర్హులు గాలిలో... అనర్హులు పల్లకిలో...

2లో..



పెట్టేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న కడుపు నిండా వడ్డీస్తాడనే నానుడి మాట ప్రస్తుతం సింగరేణి సంస్థలో జరుగుతున్న మెడికల్ బోర్డులో నిజమనే బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. సింగరేణి సంస్థలో జరుగుతున్న మెడికల్ బోర్డుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా 2 ఏళ్ల సర్వీస్ ఉన్న కార్మికుడు మెడికల్ ఇన్వాడిలేషన్ కోసం అనారోగ్య సమస్యలతో దరఖాస్తు చేసుకుంటే అన్ ఫిట్ చేసే అవకాశం ఉంటుందని కార్మికులు పేర్కొంటున్నారు.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి



# దివెన్నెల దీవాళి

ఆకట్టుకుంటున్న రంగు రంగుల దీపాలు

ప్రారంభమైన కొనుగోళ్ల సందడి

భద్రాచలం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి

దీపావళి అంటేనే వెలుగులు ప్రతి ఇంటిలో విరజిమ్ముతాయి. ప్రతి ఇంటిని దీపాలతో ఆలంకరిస్తారు. అందుకు ప్రమిదలు ఆకర్షణీయంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఈ సారి భద్రాచలం లో రాజస్థాన్, బెంగాల్, గుజరాత్, కోల్ కత్త, పాండిచ్చేరి నుంచి తెచ్చిన



# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై సమీక్షించాలి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

నవంబర్ 12న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ ప్రారంభం

-సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ప్రకటన



2లో...

# సేవల్లో.. శెభాష్...

2లో..



భద్రాచలం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సేవలు చకచకా జరుగుతున్నాయి. తహసిల్దార్ తూమాటి శ్రీనివాస్ తో పాటు ఆర్ఐలు బుద్ద నరసింహారావు, బిక్కులాల్ లు ఒక బృందంగా రెవెన్యూ సేవలను ప్రతి ఒక్కరికి చేరువ చేయడంలో ముందుండి పనిచేస్తుండడం వలన వారు జననీరాజనం పొందుతున్నారు.

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

రెవిన్యూ పనుల్లో తహసిల్దార్ శ్రీనివాస్ మార్కు...

వరదల్లోనూ మరపురాని సహాయక చర్యలు....

పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి...

## గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి....



*బూర్గంపాడు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి*

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్ధవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్ధాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,సీఐ వినయ్ కుమార్,ఎస్సైలు రాజేష్,నాగబిక్షం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై సమీక్షించాలి

*కొత్తగూడెం (సింగరేణి), అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:*

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి లైజన్ ఆఫీసర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని, ప్రమోషన్లు, పోస్టింగులలో ఈ వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం జరిగిన కమిషన్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సింగరేణి సంస్థ సీఎండి ఎన్.బలరామ్, కమిషన్ సభ్యులు, సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ అధికారులకు ప్రమోషన్లు కల్పించే కమిటీలలో, రక్షణ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ కులాల నుంచి కనీసం ఇద్దరిని సభ్యులుగా చేర్చాలని సూచించారు. తద్వారా ఆ కులాల వారికి అన్యాయం జరగకుండా చూసి అవకాశం ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాలను ప్రతీ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఈ విషయంలో ప్రభుత్వం తరపున మాట్లాడి సహకరిస్తామని వివరించారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ గా ఉన్న ఎన్.బలరామ్ ఇప్పటికే అన్ని రకాల సమస్యలను సమర్ధంగా పరిష్కరిస్తున్నారని, కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించారు. సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కమీషన్ ఛైర్మన్ సూచించిన విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో పేర్కొన్న ప్రతి సమస్యను తాను నమోదు చేసుకున్నామనీ, నిబంధనలు మేరకు అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కమిషన్ సూచన మేరకు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ కార్యాలయాన్ని కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేశామని, నవంబర్ 12వ తేదీన దీనిని ప్రారంభించ నున్న ట్లు తెలిపారు. సమావేశం ప్రారంభంలో అన్ని ఏరియాల నుంచి వచ్చిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు వివిధ రకాల ప్రమోషన్లు, బదిలీలలో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. అనేక వ్యక్తిగత, ఉద్యోగ సమస్యలు కూడా కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ తో పాటు సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ పా జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్. డి. ఎం.సుభాని, జీఎంలు శామ్యూల్ సుధాకర్, కవిత నాయుడు, బెనడిక్ట్ నికోలస్, ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, ఎస్టి చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, జీఎంలు సురేష్ బాబు, బండి వెంకటయ్య, సూర్యనారాయణ, డీజీఎం పర్సనల్ అజయ్ కుమార్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు, ఏరియాల లైజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అర్హులు గాలిలో! అనర్హులు పల్లకిలో!

*ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:*

కానీ వాటికీ విరుద్ధంగా 2 ఏళ్ల సర్వీస్ ఉండి అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని ఫిట్ చేస్తున్నట్లు అర్హత కలిగిన కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇక ఆరోగ్య సమస్యలు లేని వారు పైరవికారులను సంప్రదించి అన్ ఫిట్ అవడం జరుగుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇటీవల జరిగిన మెడికల్ బోర్డులో ఓ కార్మికుడు కంటి, బిపి, షుగర్, థైరాయిడ్, మోకాలు, నడుము, మేడ నొప్పులు సమస్యలు ఉండడం, 2023లో కంటి క్యాట్రీక్ ఆపరేషన్ చేయించడం సమాచారం. సుమారుగా 3 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో జరిగిన పియంఈ పరీక్షల్లో కంటికి సంబందించి ఫిట్ నెస్ లేవని, అన్ ఫిట్ చేస్తూ కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రికి పంపడం జరిగినట్టు సమాచారం. అనంతరం కొత్తగూడెంలో పరీక్షలు నిర్వహించగా కంటి చూపు లేనందున చీఫ్ మెడికల్ ఆఫీసర్, కంటి వైద్య నిపుణులు అన్ ఫిట్ చేసి సిక్ లిస్ట్ లో పెట్టి అడ్వైస్ టూ మెడికల్ బోర్డు కోసం రిపోర్ట్ ను సంబందిత గనికి పంపినట్టు కార్మికులు పేర్కొంటున్నారు. దింతో ఆ కార్మికుడిని మెడికల్ బోర్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించినట్లు తెలుస్తుంది. సదరు కార్మికుడు మెడికల్ బోర్డుకు హాజరు కాగా డిప్రమోట్ చేస్తూ జనరల్ మజ్దూర్ గా ఉద్యోగం చేయాలని సూచించినట్లు, పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించలేదని ఆ కార్మికుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సాధారణంగా 10 ఏళ్ల సర్వీస్ ఉన్న కార్మికులు సర్వీస్ నష్టపోకుండా ఉండేందుకు సర్ఫేస్ జనరల్ మజ్దూర్ గా మార్చడం జరుగుతుందని కార్మికులు తెలుపుతున్నారు. అసలు ఫుల్ ఫిట్ ఉన్న వారు పైరవికారుల ద్వారా వెళ్లడంతో అన్ ఫిట్ అవుతున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్నందున వారు ఎలాంటి పైరవికారులను సంప్రదించకుండా వెళ్లడంతో ఫిట్ చేస్తూ సర్ఫేస్ జనరల్ మజ్దురుగా ఉద్యోగం చేయాలని సూచిస్తున్నట్లు కార్మికులు తెలుపుతున్నారు. ఇలా సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కోసం చేపట్టిన మెడికల్ ఇన్వాల్యుడేషన్ ప్రక్రియ పక్కదారి పడుతుందనే అపవాదు లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మెడికల్ బోర్డు వ్యవహారంపై నిఘా ఏర్పాటు చేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు కార్మికులు కోరుకుంటున్నారు.

# సేవల్లో శెభాష్...





తహశీల్దార్ శ్రీనివాస్

*భద్రాచలం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి*

ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ,పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిపేందుకు ఈ ముగ్గురి త్రయం సత్ఫలితాలను ఇవ్వగలిగింది. అంతకుమించి గోదావరి వరదలు పట్టణవాసుల్లో భయాందోళనకు గురి చేయగా , మేమున్నామంటూ తాసిల్దార్, ఆర్ ఐ లు ముందుండి చేసిన సహాయక చర్యలు వరద బాధితులకు మనో ధైర్యాన్ని కల్పించాయి. ప్రభుత్వ పాఠశా లలు, జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల సమయంలో, పోటీ పరీక్షలకు, కుల, ఆదాయ, పుట్టిన ధ్రువీకరణ ,ఓబీసీ, ఈడబ్ల్యూస్, నివాస ధ్రువీకరణ పత్రాలను విద్యార్థులు , అభ్యర్థులు నిరంతరం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీటన్నింటిని తహశీల్దార్ స్వయంగా పరిశీలించి ఏటువంటి ఆలస్యం కాకుండా విద్యార్థుల కోసం ధృవీకరణ పత్రాలను మంజూరు చేస్తున్నారు. ఒకవేళ ఏవైనా కారణాల రీత్యా సరైన పత్రాలను జత పరచకపోతే తహశీల్దారే స్వయంగా వారికి ఫోన్ చేసి వివరాలను తెలియజేస్తుండటం గమనార్హం. గతంలో వీటి కోసం విద్యార్థులు నానా తిప్పలు పడేవారు. అదే విధంగా విద్యార్థులు, ప్రజల కోసం తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు. ప్రతి రోజు దానిని తెరిచి ఆ సమస్యలను పరిష్కరించడంలో తహశీల్దార్ శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజలు కొనియాడుతున్నారు.



ఆర్ ఐ
బుద్ధా నరసింహారావు

### మరపురాని సేవలతో మదిని దోచి...

సాధారణంగా ఉద్యోగులకు ఆదివారం సెలవు దినం. ఈ క్రమంలో భద్రాచలం తహసిల్దార్..... ఆదివారం సెలవు దినం కావడంతో తన సొంత గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో ఇటీవల డీఎస్సీ ఎంపికలో ఉద్యోగం పొందిన ఓ యువకుడికి అత్యవసరంగా ఈ డబ్ల్యూసి సర్టిఫికెట్ అవసరం పడింది. ఆ యువకుడి అభ్యర్థన మేరకు తహసిల్దార్..... తన సొంత గ్రామం నుంచి స్వయంగా అప్పటికప్పుడు భద్రాచలం కార్యాలయానికి వచ్చి సమగ్ర విచారణ జరిపి ఈ డబ్ల్యూసి సర్టిఫికెట్ ను ఆ యువకుడికి అందించడంతో ఆ యువకుడు ఉద్యోగం పొందగలిగాడు. ఈ పనితో తహసిల్దార్ శ్రీనివాస్ పలువురు హృదయాలు గెలుచుకున్నారు.



ఆర్ ఐ
బిక్కులాల్

# దివెన్నెల దీవాళి

(మొదటి పేజీ తరువాయి...)

వివిధ రకాల ప్రమిదలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆకర్షణీయంగా ఉండటంతో వీటికి డిమాండ్ బాగా పెరిగింది. డజన్ ప్రమిదలు 40 రూపాయల నుంచి మూడు వందల వరకు విక్రయిస్తున్నారు. ఈ సంవత్సరం నాగపూర్ నుంచి లక్ష్మీ దేవి విగ్రహాలు తీసుకువచ్చి విక్రయిసు న్నారు. తులసి కోట లక్ష్మీదేవి మట్టి విగ్రహాలు, అవు, ఏనుగు, జింక, చిలుక వంటి రకరకాల బొమ్మలను అందుబాటులో ఉంచారు. పట్టణంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ ,టెంపుల్ రోడ్డు, అంబెద్కర్ సెంటర్ తదితర ప్రాంతాల్లో వ్యాపారస్తులు దీపావళి కోసం మట్టి దివ్వెలను విక్రయిస్తున్నారు. ప్రమిద లు ఆకర్షణీయం గా అందంగా ఉండడంతో ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సంవత్సరం ఎన్నో అందమైన దీపాలను అందుబాటులో ఉంచారు. లైట్లతో అమర్చడానికి వీలుగా ఉండేలా దీపాలను అందుబాటులో ఉంచారు . ఒకే సారి 5 నుంచి 10 దీపాలు వెలిగించే వీలుగా దీపాలను అందుబాటులో ఉంచారు. ఇంట్లో అందంగా అమర్చుకొనే వివిధ రకాల దీపాలను అందుబాటులో ఉంచారు. దీపావళి దీపాల కొనుగోళ్లతో మార్కెట్ సందడి మారింది.

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖమంత్రిపొంగులేటిశ్రీనివాస్ రెడ్డికి సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో జన్మదిన కేక్ ను కట్ చేయించి మంత్రులు, యంపిలు, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల మదిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు రామ సహాయం రఘురాం రెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# విధులలో ఒత్తిడి జయించాలి

**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

పోలీసులు విధులలో ఉన్నప్పుడు ఒత్తిడిని జయించాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షుడు జవాది వెంకటేశ్వర బాబు కోరారు. సోమవారం స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలోని సిబ్బంది, సర్కిల్ ఆఫీస్ లో పనిచేసే పోలీస్ సిబ్బందికి ఒత్తిడిని జయించడం మేనేజ్మెంట్ మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఒత్తిడిని జయించడంతో పాటు, వ్యక్తిత్వ వికాసం గురించి, ఒత్తిడి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏ విధంగా మనం ఆ ఒత్తిడి జయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, సబ్ డివిజన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

**టేకులపల్లి, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ సోమవారం ఆకస్మికంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యకార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి, సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకోవడం జరిగింది. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వివిఎం తనిఖీ చేశారు. అనంతరం మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని ఇబ్బంది. ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని గర్భిణీల నమోదు సంఖ్య చాలా తక్కువగా ఉందని దీనిని మెరుగుపరచుకోవాలని అలాగే క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ కి దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ విజయశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ ,కౌసల్య సింగ్, ధర్మపురి రవికుమార్,నాగ లక్ష్మి,కిరణ్ కుమారి,హారిక,ల్యాబ్ టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జియం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు –2024 నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 28 నుండి నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అవినీతి రహిత నవభారత దేశ నిర్మాణంలో భాగంగా సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదం సమగ్రత సంస్కృతి – దేశ పురోభివృద్ధి అనే నినాదంతో సింగరేణి ముందుకు వెళ్తుందన్నారు. సింగరేణిలో అవినీతిని అరికట్టే విధానంలో భాగంగా నగదు రహిత విధానం, సీసీ కెమెరాలు, కార్యాలయాలలో బయోమెట్రిక్ విధానాలను ప్రవేశపెట్టామని తెలిపారు. సంస్థలో ఎవరైనా ఉద్యోగులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చే ఫిర్యాదులపై విజిలెన్స్ విభాగం పారదర్శకంగా విచారణ జరిపి దోషులకు శిక్ష పడే విధంగా తగుచర్యలు తీసుకుంటుందని తెలిపారు. విజిలెన్స్ విభాగం సంస్థ నిధులు, ఆస్తుల పరిరక్షణకై నిఘా ఉంచి సంస్థలో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా సంస్థ ఆదాయం వృధా కాకుండా తగు చర్యలు, సూచనలు చేస్తుందని, సంస్థలో పని చేసే ఉద్యోగులు లంచం ఇవ్వకూడదని, లంచం తీసుకోకూడదని, అవినీతికి పాల్పడరాదని, తమ స్వప్రయోజనాల కొరకు అవినీతి పరులకు సహకరించవద్దని సూచించారు. సంస్థలో నియమ నిబంధనను అనుసరించి తమ విధులను సక్రమంగా నిర్వర్తించి తమతో పని చేయుచున్న మహిళా ఉద్యోగులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, తద్వారా తమ ఉన్నతికి, సంస్థ ఉన్నతకి పాటుపడాలని, వివిధ గనులు, విభాగాలలోని ఉద్యోగులకు అవగాహనా కల్పించే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిదంగా ఉద్యోగులు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. జెకెఓసి, కెఓసి గనుల్లో మేనేజర్లు, అన్ని విభాగాలల్లో విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంబిస్తూ అధికారులు, ఉద్యోగులందరూ మొదటి షిఫ్ట్ లో పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. ముందుగా విజిలెన్స్ వారోత్సవాల గోడ ప్రజలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, అక్టోబర్28,ప్రజాజ్యోతి :**

మండలంలోని సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి, టేకులపల్లి మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని చేతుల మీదుగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజానీకానికి కేకు, స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు. అనంతరం కోరం సురేందర్ అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోరం సురేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి ఆపద అంటే నేనున్నానని వచ్చే నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆయన పుట్టినరోజు కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతా ఇక్కడ చేరి ఈ కేక్ కటింగ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని మేమంతా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట నడుస్తామని కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని, మండలం అధ్యక్షులు భూక్య దేవానాయక్, మాజీ సర్పంచ్ బోడా సరిత,బోడ నిరోషా, ఇస్లావత్ రెడ్డి నాయక్, బానోత్ భద్రు, పూర్ణ, బోడ మంగీలాల్ నాయక్, ఇది గణేష్,మూడు సంజయ్, మోకాళ్ళ పోషాలు,సర్దార్,రవి,బొడ్డు అశోక్,అఫ్రోజ్ పాషా,సామినేని సాయి రేఖ శివాజీ, నల్లమోతు వెంకటేశ్వర్లు,ధర్మ,మచ్చా సుధాకర్ తదితరులు పాలుగోన్నారు.

# టియంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శిగా తిప్పారపు ముత్తయ్య

**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**



టియంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శిగా తిప్పారపు ముత్తయ్యను టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ సోమవారం నియమించారు. ఈ సందర్భంగా మేకల శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అనునిత్యం సహకరిస్తూ, తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు ఆధ్వర్యంలో తెలంగాణ యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, మానుకోట జిల్లా ఇంచార్జ్ నాయకత్వంలో తిప్పారపు ముత్తయ్య మాదిగ పని చేయడం జరిగిందన్నారు. తిప్పారపు ముత్తయ్య సంఘంలో చాలా కీలకంగా పనిచేస్తూ అన్ని సంఘం అభివృద్ధికోసం, వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సి వర్గీకరణ అమలు చేసే వరకు, నిరంతర పోరు కొనసాగించేందుకు జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు.

# మంత్రి పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు

**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మి దంపతులు బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని కొనియాడారు.

## ఏకలవ్య ఉపాధ్యాయుల నూతన కమిటీ ఎన్నిక



**టేకులపల్లి, అక్టోబర్28,ప్రజాజ్యోతి:** ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల నూతన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణరాష్ట్రంలోని 23 ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి తెలంగాణరాష్ట్రకమిటీ అధ్యక్షుడిగా మూడు రాంబాబు, ట్రెజరిగా ధారావత్ మోహన్ లాల్ లను ఉపాధ్యాయులు ఎన్నుకోవడం జరిగింది. ట్రెజర్ గా నియమితుడైన ధరావత్ మోహన్ లాల్ స్వస్థలం టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామ నివాసుడు ప్రస్తుతం ఈ ఎం ఆర్ ఎస్ గుండాల పాఠశాలలో సోషల్ టీచర్ గా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు అతనికి అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శీనన్న జన్మదిన వేడుకలు




**అశ్వాపురం ప్రజా జ్యోతి దినపత్రిక అక్టోబర్ 28**

భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న అంటే ఒక వ్యక్తి కాదు శక్తి అని ప్రజల గుండెలలో ఉన్నాడని ఆయనని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు బాణసంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఈ కార్యక్రమంలో , పి హెచ్ సి రోగులకు సీతారాంపురం లోని మానవీయ, మండల కేంద్రంలోని ఆరిపా - రోస్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, పాలు, బ్రెడ్పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాదినేని రాంబాబు, కాక రాములు, బట్ట సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి తూము రాఘవులు, మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**బూర్గంపాడు,అక్టోబర్ 28, ప్రజాజ్యోతి** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో సోమవారం సమాచార ,రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడే వ్యక్తి శీను అన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి బూర్గంపహాడ్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి ,బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మందనాగరాజు,నాయకులు ఇంగువ రమేష్,జి ప్రవీణ్ ,కైపు శ్రీనివాసరెడ్డి పోలుకొండ ప్రభాకర్ ,చిప్పారాజు ,యువజన కాంగ్రెస్ నాయకులు రహీంఖాన్, రాపాక నరేంద్ర ,కేసుపాక మహేష్, బర్ల సాయి, తోకల మోహన్రావు, కారం హనుమంతు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా ప్రభుత్వ వైద్యశాల లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ లను పంపిణి చేశారు. ప్రజల మనసును చురకొన్న మంత్రి బొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, పత్తి స్వప్న , సయ్యద్ ఆజామ్, అంకెపాక నవీన్, వారా రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, సీనియర్ నాయకులు మడుగు సాంబ మూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, మాజీ వైస్ యంపిపి మండల రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు ఎట్టి. హరికృష్ణ, ఆరేం కిరణ్, పూనెం సురేందర్, పద్మ, పార్వతి, గిన్నారపు రవి, జాఫర్, జెట్టి కిషోర్, ఐజాక్, జాన్సన్, సోను, హరినాథ్, మహిళలు, యూత్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# తోగ్గూడెం క్వారీలపై చర్యలు తీసుకోవాలి

- గిరిజన చట్టాలను రక్షించాలి
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివ నాయక్
- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి



**పాల్వంచ, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధి తోగ్గూడెం గ్రామంలో ఉన్న అక్రమ క్వారీలపై చర్యలు తీసుకోవాలంటూ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివనాయక్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ను కోరారు. సోమవారం సేవాలాల్ సేన నాయకులు ఐటీడీఏ పీవో ను కలిసి తోగ్గూడెం అక్రమ మైనింగ్ పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలోత్ శివ నాయక్ మాట్లాడుతూ.. పాల్వంచ మండలంలోని తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 1/70, 1/59 పీసా చట్టాలను తుంగలో తొక్కి గిరిజనేతరలు లబ్ధి చేకూరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ యజమానులు పెద్ద పెద్ద బాంబులతో బ్లాస్టింగ్ లను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. బ్లాస్టింగ్ వలన వచ్చే కాలుష్యం, ధూళితో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, బ్లాస్టింగ్ చేయడం వలన ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారి ఇండ్లు పూర్తిగా పగుళ్లు ఏర్పడుతున్నాయన్నారు. ఆ బాంబుల శబ్దంతో భవిష్యత్తులో ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. క్రషర్ యజమానులు రాత్రి, పగలు తేడా లేకుండా వందల సంఖ్యలో లారీలను పెట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారన్నారు. క్వారీలను, కుంటలను పూడ్చకుండా అలాగే వదిలేస్తున్నారని, వాటి వల్ల క్వారీలలో నీళ్లు నిలువ ఉండటం రైతులకు పంటలు పండటం లేదని, వ్యవసాయ మోటార్లకు నీరు అందడం లేదని తెలిపారు. తోగ్గూడెం పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలు ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తవ్విన క్వారీలకు చుట్టూ ఫెన్సింగ్ తీగలు లేకపోవడం వల్లనే అనేక పాడి పశువులు ప్రమాదాలకు గురై చనిపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ మైనింగ్ క్వారీలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ధరవత్ కృష్ణ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా నాయకులు యోగి నాయక్, నరేష్ నాయక్, సంతోష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు జర్పుల పరమేశ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, కిషోర్, రామకృష్ణ, గిరి పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

## మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**బూర్గంపాడు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజా నాయకులు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార శాఖామాత్యులు శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్ట విజయ గాంధీ ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నందు మెగా రక్తదాన శిబిరము ఏర్పాటు చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. కేక్ కటింగ్ చేశారు అనంతరం వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. సేవాకార్యక్రమాలను కాంగ్రెస్ శ్రేణుల సహకారం సమన్వయంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు యువజన నాయకులు భజన్ ప్రసాద్, బూర్గంపహాడ్ టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు ,బీసీ సంఘం నాయకులు దాసరి సాంబ, చిప్పా రాజు , మాజీ సర్పంచ్'లు తాటి వీరాంజనేయులు, పాయం వెంకటేశ్వర్లు, తాటి సత్యనారాయణ, అరియం కృష్ణమూర్తి, బొర్రా శివయ్య ,శనగా కిషోర్ ,మండలంలోని పలు గ్రామాల యువజన కాంగ్రెస్ నాయకులు ఐఎన్టియుసి నాయకులు ,ఎన్ ఎస్ యు ఐ నాయకులు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు

## కేటీఆర్ ఇంటిపై పోలీసుల దౌర్జన్యం అప్రజా స్వామికం.

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు..

**జూలూరుపాడు : అక్టోబర్ 28, ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటిపై పోలీసులు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తీవ్రంగా ఖండించారు.సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆదివారం కేటీఆర్ ఇంట్లో పోలీసుల సోదాలు చేయడాన్ని తప్పుబట్టారు. కారణం, వారెంట్ లేకుండా పోలీసులు తనిఖీల పేరుతో దాడులకు పాల్పడటం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని మండిపడ్డారు. కేటీఆర్ బావమరిది గృహప్రవేశం సందర్భంగా జరుగుతున్న దావత్ విషయంలో లేనిపోని ప్రచారం చేసి పోలీసులు దాడి చేయడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఎక్కడో ఏదో జరిగితే కేటీఆర్ కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్ పట్ల పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు..



# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు:అక్టోబర్ 28,ప్రజా జ్యోతి**



రాష్ట్రరెవెన్యూగృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జూలూరుపాడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు సీట్లు పంపిణీ చేసినారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పొంగులేటి శీనన్న పేద ప్రజల పెన్నిధి అని, తమ పొంగులేటి ట్రస్టు ద్వారా ఉమ్మడి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ పరమావధిగా భావించారు కాబట్టే ప్రజల గుండెల్లో శీనన్నగా చిరస్మరణీయంగా నిలిచారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నిలబడి, ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాల్లో గెలవడానికి కీలక పాత్ర పోషించారని. పొంగులేటి శీనన్న ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని మరింత ఉన్నంత పదవులు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీపీ లాలునాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రాంబాబు, సీనియర్ నాయకులు నున్న కృష్ణయ్య, బానోత్ కిషన్, లకావత్ లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# మునగ తోటల పెంపకంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

**బూర్గంపాడు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండలంలోని 18 గ్రామ పంచాయితీలో సోమవారం నుండి ఈనెల 30వ తేదీ వరకు మునగ తోటల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జములారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా సోమవారం మోరంపల్లిబంజర్, పినపాక పట్టినగర్, అంజనాపురం, నకిరిపేట, టేకులచెరువు, ఇరవెండి, మోతె గ్రామ పంచాయితీల్లో రైతులకు మునగ తోటల పెంపకంపై మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు, కూలీలకు మునగ తోటల పెంపకం ద్వారా చేకూరే ఆర్థిక లబ్ధి గురించి వివరించారు. ఉపాధి హామీ ద్వారా మునగ మొక్కలు పెంచుకునే రైతులకు ఒక ఎకరానికి కూలీల ఖర్చు రూపంలో 76,866 రూపాయలు, సామగ్రి ఖర్చుల రూపంలో 34,500 రూపాయలు మొత్తంగా 1,11,366 రూపాయలు లబ్ధి పొందుతారని తెలిపారు. మునగ తోట వేసుకున్న రైతులకు మునగ కాయలు ద్వారా వచ్చే ఆదాయంలో పాటు మునగ గింజలు, మునగ ఆకు పొడి ద్వారా వచ్చే అదనపు ఆదాయం గురించి వివరించారు. మునగను నిత్యం మనం తీసుకునే ఆహారంలో భాగంగా చేర్చుకోవడం ద్వారా మన ఆరోగ్య పరంగా ఉండే లాభాలను అవగాహన కల్పించారు. బూర్గంపహాడ్ మండలంలో 400 ఎకరాలు మునగ పంట వేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునగ పంట ద్వారా లాభాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శంకర్, ఏపీఎం నాగార్జున, ఏపివో విజయలక్ష్మీ, పంచాయితీ కార్యదర్శులు, ఈసీ వెంకట్, ఏఈవోలు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**జూలూరుపాడు:అక్టోబర్ 28,ప్రజా జ్యోతి**



రాష్ట్రంలోని రైతులను ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిండా ముంచిందని బిజెపి కిసాన్ మోర్చ్ జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి విమర్శించారు.జూలూరుపాడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా ,రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినది, పహాణి నక్కల పైన రుణం తీసుకున్న రైతులు యొక్క రుణమాఫీ గురించి కాంగ్రెస్ ప్రభుత్వం అసలు పట్టించుకోవట్లేదని, రెండు లక్షల పైబడి రుణమున్న రైతుల రుణాలను మాఫీ చేస్తామని మంత్రులు పదే పదే చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఆచరణ సాధ్యం కాలేదని ఆయన ఆరోపించారు. మంత్రుల మాట నమ్మి రైతులు వడ్డీకి డబ్బులు తీసుకొచ్చి రెండు లక్షల పైనున్న డబ్బులను చాలా మంది రైతులు బ్యాంకుల్లో చెల్లించాలని, కానీ అలా చెల్లించిన వారికి ఇంతవరకు మాఫీ చేయలేదు, పంటలకు పెట్టుబడి కావాల్సిన రోజులలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నానా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు మరియు కూలీలు కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాల్లో గెలిపించినారు, కానీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సరిగ్గా నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలు అతివృష్టి, అనావృష్టి వలన నష్టపోతే పూర్తి నష్టపరహారం కోసం ఫసల్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టినది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసి ఉంటే ఈ మధ్యకాలంలో వచ్చిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పూర్తి నష్టం పరిహారం వచ్చేదని, రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయకపోవడంతో రైతులు అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం పత్తికి 7500 మద్దతు ధర కల్పిస్తుందని దాని తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా పత్తి పంటకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పింది కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పత్తి పంటకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం భూసార పరీక్షలకు నిధులు ఇస్తున్నది కానీ రాష్ట్రప్రభుత్వం ఎక్కడ భూసార పరీక్షలు చేసిన దాఖలాలు లేవు, రైతులకు భూ సమస్యలను పరిష్కారం చేయకుండా భూమాత అని యాప్ తీసుకొస్తున్నాము అని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. రైతుల యొక్క వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వడం లేదు దానివల్ల బ్యాంకుల్లో రుణాలు రావట్లేదని దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, అదేవిధంగా రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం అందకుండా పోతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు EV రమేష్, నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, మండల కార్యదర్శి భూక్య రమేష్, సిరిపురపు గోపాలరావు, వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల భవిష్య నిధి ట్రై పర్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సింగరేణి అధికారులు, సియంపిఎఫ్ అధికారులు, కార్మిక నాయకులకు సోమవారం వైసిఓఏ క్లబ్ లో ట్రైపర్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం సియంపిఎఫ్ అసిస్టెంట్ కమీషనర్ యం.కనకమ్మ మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని సియంపిఎఫ్ సంబంధిత సమస్యలు, కాంట్రాక్టు ఉద్యోగుల సియంపిఎఫ్ సంబంధిత సమస్యలు, విడో పెన్షన్ సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. సియంపిఎఫ్ సంబంధిత సమస్యలను పరిష్కరించుటకు అసిస్టెంట్ కమీషనర్ కు విన్నవించుకోవాలని కోరారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఈ సమావేశం నిర్వహిస్తామని, పెన్షన్, సియంపిఎఫ్ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని సకాలంలో నివృత్తి చేస్తామన్నారు. అలాగే ఉద్యోగులకు సమస్యలు ఉన్నట్లయితే నేరుగా సియంపిఎఫ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. అనంతరం కోయగూడెం ఉపరితల గనినందు నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ (సహపంక్తి భోజనాలు) కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏరియా జియం జాన్ ఆనంద్, ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సివిల్ రవికుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సియంపిఎఫ్ ఇన్స్పెక్టర్ పిల్లి చిరంజీవి, సిబ్బంది, గుర్తింపు సంఘ డిప్యూటి జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షులు జె. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉచిత నైపున్యాభివృద్ధి తరగతులు ప్రారంభం




**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి సేవాసమితి ఆద్వర్యంలో ఉచిత నైపున్యాభివృద్ధి తరగతులను సోమవారం సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాది పొంది తమ కుటుంబాలను పోషించుకోవాలని సూచించారు. 3 నెలలు నిర్వహించే శిక్షణలకు తప్పక అందరు హాజరు కావాలని, ఈ సంవత్సరం సేవాసమితి ద్వారా రెండు టైలరింగ్ కోర్సులు, రెండు మగ్గం కోర్స్ మూడు బ్యుటిషియన్ కోర్సు ద్వారా 175 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అనంతరం సింగరేణి సేవా సమితి, ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా సేవా సమితి ఇల్లందు ఏరియా వారి అధ్వర్యంలో సేవా అధ్యక్షురాలు, సేవా సమితి సభ్యులు, శిక్షకులు అందరు కలిసి పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సేవా సహాయ కార్యదర్శి సులక్షణ, సేవా సమితి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలు



**చంద్రుగొండ, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి:**

చంద్రుగొండ మండలంలో రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల సంబరాలు నిర్వహించారు. మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్ లు కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి పొంగిలేటి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు వెంకటరమణ , సయ్యద్ రసూల్ ,బొర్రా సురేష్, ఫజల్ భక్ష్ ,ధరావత్ రామారావు, గాదె శివప్రసాద్ ,గుగులోత్ బాబు, బానోతు రాముడు, ఇస్లావత్ రుక్మిణి, చలపతిరావు ,నున్న వెంకటేశ్వర్లు, మెకానిక్ చారి, వేముల కోటి, ఆలకుంట రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకున్నట్లు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ తిరుపతి ఆదేశాల మేరకు ఇల్లందులోని బొజ్జాయిగూడెం సమ్మక్క – సారక్క గద్దెల వద్ద జరిపిన వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ నుండి హైదరాబాదుకు ఇల్లందు మీదుగా తరలిస్తున్న 2 కిలోల ఎండు గంజాయి, ఒక బైకును స్వాధీనం చేసుకోని, కర్మకాండ వెంకటేష్, కిషోర్ లను పట్టుకోవడం జరిగిందని, వీరి వద్ద రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీలలో సీఐ శ్రీనివాస్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, హరీష్, వెంకట్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆర్థిక సహాయం





**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం 19వ వార్డులో నిరుపేదలకు కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సత్తయ్య, రాములు కుటుంబాలకు ఇంటిపై కప్పు రేకుల కొరకు శీనన్న జన్మదినం రోజున ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు కౌన్సిలర్ పత్తి స్వప్న రంజిత్ ను అభినందించారు.

# నవంబర్ 4 నుంచి సామాజిక ఆర్థిక సర్వే

**చంద్రుగొండ, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

నవంబర్ 4 నుంచి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించనున్నట్లు తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ తెలిపారు. చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి అధికారులతో సామాజిక ఆర్థిక సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మండలంలోని అన్ని పంచాయతీలో నవంబర్ 4 నుండి సామాజిక ఆర్థిక సర్వే ఇంటింటికి వెళ్లి నిర్వహించాలన్నారు. మండలంలో తొమ్మిది వేల ఇళ్ళు ఉన్నాయని 150 ఇళ్లను ఒక బ్లాకుగా ఏర్పాటు చేసి రోజుకు పది ఇళ్ళను సర్వే చేయాలని దీనికిగాను 150 ఇళ్లను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. 60 మంది ఎన్యుమరేటర్లను నియమించినట్లు తెలిపారు. సర్వేలో 75 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాన్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత, రాణి, ఏఎస్ఓ భాగ్యలక్ష్మి, ఏపిఎం సంతోష్, పంచాయతీ సెక్రటరీలు, ఐకెపిసీపీలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# పర్యాటక హబ్బుగా తుమ్మలచెరువు

**అశ్వాపురం ప్రజా జ్యోతి అక్టోబర్ 28**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పరిధిలోని తుమ్మలచెరువు పర్యాటక హబ్ కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధిగాంచిన తుమ్మల చెరువును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. త్వరలో పర్యాటక కేంద్రంగా మారనున్న తుమ్మలచెరువు మొండికుంట నుండి తుమ్మలచెరువు వరకు రోడ్డు సౌకర్యం సిట్టింగ్ బల్లాలు క్యాంటీన్ మరియు బోట్స్ మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, తహసిల్దార్ స్వర్ణ, ఆర్ ఐ లావణ్య, నీటిపారుదల శాఖ డి. ఈ రమేష్ ,ఏ ఈ భాస్కరరావు ఎంపీ ఓ తిరుమలరావు తుమ్మలచెరువు గ్రామపంచాయతీ కార్యదర్శి దినేష్ కుమార్ అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్స్ మాజీ ఎంపీటీసీ కంటం నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వత నరేష్ పాల్గొన్నారు



# రాష్ట్రంలో కక్షపూరిత పరిపాలన సాగుతుంది

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

**భద్రాచలం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

తెలంగాణాలో కక్షపూరితమైన వాతావరణం కొనసాగుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం భద్రాచలంలో అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో పాలన కక్షపూరితంగా సాగుతుందని, 100శాతం తెలంగాణాలో ఉప ఎన్నికలు వస్తాయని రేగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన గాలికొదిలేసి విదేశీ టూర్ల ద్వారా ప్రజల సొమ్మును మంత్రులు ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. ఉప ఎన్నికలు రావడం ఖాయమని, అలా జరిగితే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అమలుకాని హామీలతో ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాలం వెళ్లదీస్తుందే తప్ప హామీలు అమలు కావడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ వర్గమైనా ప్రశాంతంగా ఉందా అని ప్రశ్నించారు. విద్యార్థులకు, ఉద్యోగస్తులు, ఆఖరికి పోలీసు ఉద్యోగస్తులు కూడా రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారంటే ప్రజా పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదే అని , కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. పాలకప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే అంతకంతకూ ముందుకు పోతామని రేగా స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ మానే రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్ కుమార్ , కణితి రాముడు, కోలరాజు, రేసు లక్ష్మి, రామిరెడ్డి, గుంజా ఏడుకొండలు, కాపుల సూరిబాబు, నర్సింహులు, అయినాల రామకృష్ణ, అంబటి కర్ర కృష్ణ, చిట్టిమల్ల అనిల్ కుమార్ , శివ, రాఘవ, ప్రకాష్, పూజల లక్ష్మి, సీతామహాలక్ష్మి, ప్రియాంక, నాగరాజు, రాణి, కీసర యువరాజు, గుంజా బాబు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## ఐటీడీఏ పీవో బి. రాహుల్



**భద్రాచలం, అక్టోబర్ 28 ,ప్రజాజ్యోతి:** సీజనల్ వాధ్యుల పట్ల గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకులం, ఈఎంఆర్ ఎస్ పాఠశాలల హెచ్ ఎంలు,వార్డెన్లు, ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు త్రాగే మంచినీటిపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో పచ్చ కామెర్లు డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. గిరిజన దర్బార్ కు వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నిర్వహించిన గిరిజన దర్బార్ లో ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కొరకు ,స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, యల్ టి ఆర్ భూ సమస్యలు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చేరడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, ట్రైకర్ సబ్సిడీ రుణాల కొరకు, పంట పొలాలకు నీరు అందించడానికి కరెంటు, బోరు మంజూరీ కొరకు, పోడు భూములకు పట్టాలు ఇప్పించుటమరియుఅ్లాన్లోపొందుపరచుట కొరకు,రైతుబంధు రుణం ఇప్పించుట కొరకు, కిరాణా షాప్, ఫ్యాన్సీ స్టోర్ రుణాల కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారనీ ఆయన తెలుపుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఏవో రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణమ్మ ,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ .ఓ భాస్కరన్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ,, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, హెచ్ ఈ ఓ లింగ నాయక్, పి వి టి జి అధికారి మనిధర్, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ,సిబ్బంది ముదిరాజ్,భద్రమ్మ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జన్మదిన వేడుకలు



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాని సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాసి బస్తీలోని పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్ లను పంపిణీ చేశారు. అనంతరం ఐత ఫంక్షన్ హాల్ లో రక్తదాన, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# భద్రాద్రి పోలీసుశాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**భద్రాచలం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** భద్రాచలం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ సంజీవరావు సూచన మేరకు ఎస్సెల ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్దసంఖ్యలో పోలీసు సిబ్బంది, యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది యువత రక్తదానం చేశారు. తొలుత సీఐ సంజీవరావు పోలీసు అమర వీరులను స్మరిస్తూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతిఒక్కరూ రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్లవుతుందని తెలిపారు. యువత రక్తదానం చేయడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సెలు విజయలక్ష్మి, మధుప్రసాద్, పీవీఎన్.రావు, కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది. యువకులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి, ఉద్యోగాలు ఇవ్వాలి

## భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు



**భద్రాచలం, అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** కోయగూడెం ఓసి 2 లో భూమి కోల్పోయిన నిర్వాసితులకు భూమికి బదులు భూమి, ఉద్యోగాలు ఇవ్వాలని భద్రాచలం మాజీ ఎంపీ మిడియం బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితులు ఐటీడీఏ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు, అనంతరం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఐటీడీఏ పీవో కు వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ చేపట్టిన కోయగూడెం ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిలో టేకులపల్లి మండలం లచ్చగూడెం, కోయగూడెం, దంతెలతండ, కొత్తతండ, జేత్యతండ గ్రామాలకు చెందిన గిరిజనుల సాగు భూములు 231.91 హెక్టార్లు కోల్పోయారని అన్నారు.పోడు సాగుచేస్తున్న గిరిజనులకు ఎటువంటి నష్టపరిహారం పునరావాసం చెల్లించకుండా పంటలను ధ్వంసం చేసి భూములు లాక్కున్నారని తెలిపారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 2007 నుంచి గిరిజన నిర్వాసితులకు అండగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ అధికారులు న్యాయం చేయకపోవడం వల్ల హైకోర్టు లో న్యాయపోరాటం చేస్తున్నామని తెలిపారు.2011లో హైకోర్టు భూములపై గిరిజన నిర్వాసితులకు హక్కు ఉందని వారికి న్యాయం చేయాలని తీర్పు ఇచ్చిందని అన్నారు. ఆనాటి తీర్పును కూడా పూర్తిగా అమలు చేయకుండా పునరావాసం జీవో నెంబర్ 68 ప్రకారం నామమాత్రంగా ఇచ్చారన్నారు.దీంతో 2016లో సాగు భూములు కోల్పోయిన గిరిజన నిర్వాసితులకు జీవో నెంబర్ 68, అటవీ హక్కుల చట్టం 2005 ప్రకారం భూమికి బదులు భూమి, ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టు లో కేసు వేశారని 2024 సెప్టెంబర్ 27న నిర్వాసితులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని తెలిపారు. హైకోర్టు తీర్పు అమలు జరిపి కోయగూడెం ఓసి 2 భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి, ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థ కు కోట్ల రూపాయల లాభాలు కోయగూడెం ఓసి వల్ల వచ్చాయి కానీ నిర్వాసితులకు మాత్రం నష్టపరిహారం ఇవ్వలేదన్నారు.ఐటీడీఏ పీవో నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు,పూనెం స్వామి, దొడ్డ సంపత్ కుమార్,ఈసం చుక్కమ్మ, దొడ్డ గంగమ్మ,బోడ క్రిష్ణ,వస్రాం,బానోత్ లక్ష్మణ్, నాగేశ్వరరావు, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పర్రె శ్రీనివాస్, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**భద్రాచలం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ ప్రధాన కార ్యద ర్శి దొడ్డిపట్ల కోటేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ముఖ్య అతిధిగా విచ్చేసి కారుణ్య అనాధ బాల, బాలికల ఆశ్రమంలో కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సరేళ్ల నరేష్, భద్రాచలం హోటళ్ల సంఘం అధ్యక్షుడు రెడ్డిబత్తుల కృష్ణారెడ్డి, ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, భూక్యా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 38 లీటర్ల గుడుంబా పట్టివేత



**భద్రాచలం, అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** భద్రాచలం బ్రిడ్జి వద్ద ఆంధ్రాలోని గుండువారిగూడెం నుంచి సారపాకకు ఆటోలో తరలిస్తున్న 38 లీటర్ల గుడుంబాను ఎక్సైజ్ పోలీసులు సోమవారం దాడిచేసి పట్టుకున్నారు.ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం సీఐ శ్రీనివాస్,సిబ్బంది తనిఖీలు చేపడుతుండగా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురానికి చెందిన పర్సా ప్రసాద్, మెస్సా కిరణ్ ను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నాటుసారాను స్వాధీనం చేసుకుని ఆటో, బైక్, మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు, సుధీర్, హరీష్, వెంకట్, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## బోడుకు గ్రామానికి ఆర్టీసీ బస్సు పునప్రారంభం..

బస్సు సర్వీసులు ప్రారంభించిన డిపో మేనేజర్



**టేకులపల్లి, అక్టోబర్28,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని మారుమూల గ్రామాలకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో బస్సు సౌకర్యం పున ప్రారంబించారు. మండలంలోని బోడు గ్రామం మీదుగా ఇల్లందు మండలం రామకిష్టాపురం వరకు బస్సు సౌకర్యాన్ని కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఉదయం కొత్తగూడెంలో 7:15 కు ప్రారంభమైనది. బోడు మీదుగా రామకిష్టాపురంకు ఉదయం 8:30గంటలకు చేరుకుంటుందని అక్కడ్నుంచి నేరుగా కొత్తగూడెం చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల పది నిమిషాలకు బయలుదేరి 5.25 గంటలకు చేరుకుటున్నది అని తెలిపారు. ప్రయాణికుల రద్దీ పరిస్థితిని బట్టి మరిన్ని ట్రిప్పులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ తెలిపారు. గతంలో బోడు గ్రామానికి బస్సులు తిరిగేవని , తమ టార్గెట్ రాకపోవడంతో నిలిపి వేశామన్నారు డిపో మేనేజర్ తెలిపారు. ఆటో ఎక్కువగా తిరగడం వలన ఆర్టీసీబస్సును ఎక్కేవారు కాదు అని డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీని ఆదరిస్తే ప్రయాణికులకు సౌకర్యంగా బస్సులో నడిపిస్తామన్నారు. బోడు ప్రాంతానికి ఆర్టీసీ బస్సు ప్రారంభించడం పట్ల ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పోరండ్ల రామ నరసయ్య, బోడు గ్రామస్తులు సతీష్, శ్రీను, సురేష్, నరసింహారావు, సాంబయ్య, సుధీర్, శేఖర్, శివ, నారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, సంపత్, కొండారెడ్డి, రామచంద్రం, శ్రీను, వెంకట్ రాములు,ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

# మంత్రి పొంగులేటి శ్రీనన్న వ్యక్తి కాదు శక్తి : కొత్వాల





– రక్తదానం చేసిన కొత్వాల

– పొంగులేటి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**పాల్వంచ, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** రాష్ట్రరెవిన్యూ, గృహనిర్మాణశాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక వ్యక్తి కాదు శక్తి అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పొంగులేటి జన్మదినం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జగన్నాథపురంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి లో బర్త్ డే కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. రక్త దాన శిబిరం నిర్వహించి, కార్యకర్తలు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ..పొంగులేటి సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం ఆరంభించి పార్లమెంట్ సభ్యునిగా, రాష్ట్రమంత్రిగా అంచెలంచలుగా ఎదిగారని కొత్వాల అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కొత్వాల రక్త దానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, మహిపతి రామలింగం, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, బద్ది కిషోర్, సాదం రామకృష్ణ, బాలినేని నాగేశ్వర రావు, వై. వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, కందుకూరి రాము, జాలె కరుణాకర్ రెడ్డి, పాబోలు నాగేశ్వర రావు, కాపర్తి వెంకటా చారి, ఎస్ కె చాంద్ పాషా, శాంతి వర్ధన్, గంధం నరసింహారావు, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

– పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

– పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

– పాల్వంచ మండలంలో అన్నదానాలు



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దమ్మతల్లి దేవాలయంకు చేరుకొని పూజలు చేసారు. ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్రమార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు.– మండలంలో పలు చోట్ల అన్నదానాలుపొంగులేటి జన్మదినం సందర్భంగా పాల్వంచ మండలంలో నాగారంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మిదేవిపల్లిలోని అనాదాశ్రమంలో పిల్లలకు, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ధర్మాసోత్ ఉపేందర్, చౌగాని పాపారావు, మంగయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూకల ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**పాల్వంచ, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, జాలే జానకి రెడ్డి, మహిపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బద్ది కిషోర్, బట్టు మురళి నాయక్, జమ్ముల సీతారాం రెడ్డి, కాల్వ భాస్కర్, భువన సుందర్ రెడ్డి, చింతా నాగరాజు, సాదం రామకృష్ణ, మిరియాల కమలాకర్, జాలే కరుణాకర్ రెడ్డి, పెంకి శ్రీను, బాలినేని నాగేశ్వరరావు, దేవి లాల్, ఆవుల మధు, బానోత్ రాము నాయక్, కట్టా సోమయ్య, బిఎన్ చారి, స్వాతి రెడ్డి, బాలు నాయక్, ఇమ్మానుయేల్, లాలు నాయక్, అబ్దుల్లా, హెచ్చు మధు, సాంబయ్య, పోటు ప్రవీణ్, భార్గవ్, సదాశివ, నరేష్, రఫీ, సన్నీ, వేమా రాంబాబు, నూతక్కి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి : నిమ్మల రాంబాబు

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ ఎంఎల్–మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం పాల్వంచ పట్టణ పరిధి బంగారుజాల, గుడిపాడు గ్రామాలలో నిమ్మల రాంబాబు ఆధ్వర్యంలో కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిమ్మల రాంబాబు మాట్లాడుతూ.. రైతాంగం ఎన్నో ప్రయాసలకు వోర్చి, పెట్టుబడులు పెట్టి, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ సిఫారస్ కమిటీ సూచనల ప్రకారం గిట్టుబాటు ధర కల్పించకపోవడం వల్ల రైతాంగానికి ఆకలి, అప్పులు, ఆత్మహత్యలు శరణ్యమవుతున్నాయని, రైతు కోసమే మేము చేస్తున్నాం అని మీడియాలో పెద్ద, పెద్ద ప్రకటనలు ఇస్తున్నపాలకులు ఆచరణలో మాత్రం రైతాంగాన్ని ఆదుకోవడంలో విఫలమ య్యారన్నారు.



బడా వ్యాపారులకు, పెట్టబడుదారులకు అనుకూలమైన చట్టాలు తెచ్చి వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతాంగ పంటలు పత్తి క్వింటాకు రూ.18500, మిర్చి క్వింటాకు రూ.30వేలు, వరి క్వింటాకు రూ.3,500, వేరుశనగ, మొక్కజొన్నలకు క్వింటాకు రూ.25 వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అంజన్‌రావు, సోయం సుధాకర్, తాటి వెంకటరమణ, కమల, ఈశ్వరమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బైకు ను ఢీకొట్టిన బొలెరో..



**టేకులపల్లి, అక్టోబర్28, ప్రజాజ్యోతి:** ద్విచక్ర వాహనాన్ని బొలెరో డికొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. బోడు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పోలవరం నుండి టేకులపల్లి వస్తున్న బద్దు తండ గ్రామానికి చెందిన భానోత్ గణేష్ నాయనమ్మతో కలిసి టేకులపల్లి వస్తుండగా కాచంపల్లి స్పోర్ట్స్ స్కూల్ 30 మంది పిల్లలను తీసుకొని వెళ్తున్న బొలెరో టిఎస్28టిఎ 4473 వాహనం, టిఎస్ 28ఎల్ 2238 నెంబర్ గల బైకును ఢీకొనడంతో ఓ వ్యక్తి తలకు బలమైన గాయం తగలడం వల్ల అక్కడికక్కడే మృతి చెందాడు. గణేష్ నాయనమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బోడు ఎస్సై పి. శ్రీకాంత్ తెలిపారు.

# మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు




**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

రాష్ట్రరెవెన్యూ,గృహనిర్మాణ,సమాచారశాఖమంత్రిపొంగులేటిశ్రీనివాస్‌రెడ్డిజన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పిఎస్ఆర్ యూత్ నేత అవునూరి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ఉమా గణపతి శివాలయంలో జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పావురాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు కొండూరు రాజీవ్, ఎస్టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరేం పాపారావు, కింగ్ టైలర్ నాగేశ్వరావు, గట్ల అశోక్, కంది సదానందం, కంది కొమరయ్య, పి.మాధవరావు, వాడపల్లి భాస్కర్, పొడుగు రాంబాబు, డా. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి యశస్వి పుట్టినరోజు సందర్భంగా అనాధ వృద్ధులకు అన్నదానం

**ఆళ్ళపల్లి, అక్టోబర్28, ప్రజాజ్యోతి**

మండల కేంద్రానికి చెందిన తులం నాగరాజు వెన్నెల దంపతుల కుమార్తె యశస్వి పుట్టినరోజును పురస్కరించుకొని కొత్తగూడెంలోని శ్రీ స్నేహలత సంధ్యలత అనాధ శరణాలయంలో అనాధలు వృద్ధులకు అన్నదానం నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు తూముల సదానందం మాట్లాడుతూ .ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ అనేక వేడుకలను ఎంత డబ్బు ఖర్చు పెట్టామా, ఎంత ఘనంగా జరిగిందా అని ఆలోచిస్తున్న రోజుల్లో కూతురు పుట్టిన రోజు సందర్భంగా అనాధలకు ఒక పూటైనా ఆకలి తీర్చాలని ఆలోచన నాగరాజు వెన్నెల దంపతులకు రావడం అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ నాగరాజు వెన్నెల దంపతులను ఆదర్శంగా తీసుకుని మీరు చేసే వేడుకల లో అనాధలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి మానవత్వం చాటుకోవాలన్నారు. అనంతరం తులం నాగరాజు మాట్లాడుతూ మా పాప యశస్వి వేడుకలను అనాధ శరణాలయంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంత ఖర్చు చేసి వేడుకలు నిర్వహించిన రాని ఆత్మ తృప్తి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడంలో కలిగిందన్నారు. ఈ అవకాశాన్ని అదృష్టాన్ని కల్పించినటువంటి శ్రీ స్నేహలత సంధ్యలత శరణాలయ నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అవదుర్తి రాజేష్‌రేఖ చిక్కు తదితరులు పాల్గొన్నారు

# కారును ఢీకొట్టిన లారీ..

## ముగ్గురుకి గాయాలు



**టేకులపల్లి, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం వైపు నుండి వరంగల్ వెళుతున్నకారును టేకులపల్లినుండి కొత్తగూడెం వెళ్తున్న లారీ శనివారం రాత్రి ఢీకొన్న ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామం వద్ద కు వచ్చేసరికి, రాత్రి 10:30 గంటల సమయంలో ఎదురుగా వస్తున్నటువంటి బొగ్గు టిప్పర్ నీ నడుపుతున్న డ్రైవర్ కల్తి వీరస్వామి టిప్పర్ ని అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి కారుని ఢీ కొట్టగా కారులో ప్రయాణిస్తున్న నవ దంపతులకు,మరొక ముగ్గురు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం గురించి ఎంజీమ్ వరంగల్ లో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం వారు వైద్యం పొందుతున్నారు అని తెలిపారు.నూతన వరుడు అన్న అయినా ఎండి.నసీర్ ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేయడం జరిగిందిఅని ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.

# పాండురంగాపురంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పాల్వంచ మండల పరిధి పాండురంగాపురం గ్రామ పంచాయతీలోని రామాలయం నందు మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించి, ముగ్గుల పోటీలో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో నాయకులు, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, ఇట్ట బోయిన రాజశేఖర్, కనికి రెడ్డి, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# స్మశాన వాటికలో శివుని విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామదాస్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ).**

జూలూరుపాడు మండలం పరిధిలోని పాపకొల్లు గ్రామంలో సోమవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఆవిష్కరించారు విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విగ్రహం ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు చేయడంలో కార్యకర్తలు ముందుండాలని అన్నారు కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి దుద్దుకూరు మధు నున్న కృష్ణయ్య లచ్చు నాయక్ కోటేశ్వరరావు ధర్మరాజుల వెంకటనారాయణ నిమ్మటూరి కనకయ్య బూక్య అమృనాయక్ నవీన్ రాథోడ్ యాస నరేష్ ,చందా, కిషన్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పాత బస్టాండ్ వద్ద మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ళ మాధవరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ చోటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యండి. యాకూబ్, ఎల్. కృష్ణ, పర్రె. శ్రీనివాస్, పులిగళ్ళ గంగాధర్, అంబోజి రమేష్, ములుగునూరీ రమేష్ గౌడ్, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, దండ రామచందర్ యాదవ్, ఏలుగు సమంత, నాని, నిరంజన్, బద్రు, ఉమేష్, కరీం, బగ్గు రమేష్, గుంటూరు భాష పాల్గొన్నారు.

# గద్దల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**పాల్వంచ, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:**

పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పాల్గొని మాట్లాడుతూ.. పేదల పెన్నిధి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో శ్రమించి రాష్ట్రంలో అనతి కాలంలోనే అందరు అన్నగా పిలుచుకొనే జననేతగా ప్రఖ్యాతలు సంపాదించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పాము కాటుకు దుక్కిటేద్దు మృతి

**ఆళ్ళపల్లి, అక్టోబర్28, ప్రజాజ్యోతి**



మండల కేంద్రానికి చెందిన మద్దెల రాములు అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు తన సొంత పొలంలో పాము కాటుకు గురై తెల్లవారు జామున మృతి చెందింది. బాధిత రైతు మద్దెల రాములు తెలిపిన వివరాల ప్రకారం రోజు లాగానే తన సొంత పొలంలో ఎద్దులు కట్టేశానని తెల్లవారి చూస్తే మృతి చెందింది ఉందని తెలిపారు.మృతి చెందిన ఎద్దును పశువైద్యాధికారి జెట్టి వివేక్ సూచనల మేరకు పశువైద్యశాల సంచాలకులు రోళ్ళ కంటి రమేష్‌బాబు ఘటనస్థలానికి చేరుకొని ఎద్దును పరిశీలించి పాము కాటు గురై మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు అనంతరం రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి .మృతి చెందిన ఎద్దు విలువ సుమారు నలభై ఐదు వేలు ఉంటుందని తెలిపారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ బుల్లిబాబు ,మృతిచెందిన దుక్కిటెద్దు అంచనా విలువ ధ్రువ పత్రాలను రైతు మద్దెల రాములకు అందజేశారు.

## మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కు వినతి



**ములకలపల్లి, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని పాత శివాలయం శివారులోని కొమరంభీమ్ ఆదివాసీ గ్రామంలో కనీస మౌలిక వసతులైన తాగునీరు, విద్యుత్తు, వంటి సౌకర్యాలు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఐడిఓసి లో సోమవారం జరిగిన గ్రీవిన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కొమరం భీం నగర్ లో గత ఇరవై సంవత్సరాల నుంచి సుమారు 50 ఆదివాసీ కుటుంబాలు నివసిస్తున్నారన్నారు. వారికి కనీస మౌలిక వసతులైన విద్యుత్తు, ఇంటి నెంబరు, మంచినీటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఏడాది ఒక గిరిజన మహిళ విష సర్పం కరిచి చనిపోయిందన్నారు. మంచినీటి కోసం రెండు కిలోమీటర్ల దూరం నుంచి తెచ్చుకునే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ ఐడి లు, ఉన్నాయని, ఎన్నికల్లో వీరి ఓట్లను వినియోగంటున్నా నాయకులు కనీస సౌకర్యాల గురించి పట్టించుకోక పోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, బైరు సాయి, కోవ్వసి ముఖేష్, బీమా, కారం రాము, తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## ఊకంటి గోపాలరావు ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు



**పాల్వంచ రూరల్, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** పట్టణ పరిధి పాత పాల్వంచలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా అభిమానులు, పార్టీ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో ఊకంటి గోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు దేవీలాల్ నాయక్, న్యాయవాది పిట్టల రామారావు, దొప్పలపూడి సురేష్, శీనన్న అభిమాన సంఘం నాయకులు ఇజ్జగాని రవి గౌడ్, అప్పారావు, జోషి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి నభజన ప్రసాద్



**బూర్గంపాడు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ, ప్రజానాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భజన ప్రసాద్కుమార్ పాల్గొని, రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు, టౌన్ ఉపాధ్యక్షులు చిప్ప రాజు, ఉద్యమ నాయకులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు దాసరి సాంబయ్య, నాగేశ్వరరావు, సత్తిపండు, చిర్రా నాని, చంద్రు బాలకృష్ణ, ఆర్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు






### పొంగులేటి జన్మదిన సందర్భంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

### భారీ ర్యాలీతో ప్రగతి మైదానం చేరుకున్న క్రీడాకారులు

**కొత్తగూడెం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను కొత్తగూడెం ప్రకాశం మైదానంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఓల్డ్ డిపో నుండి మైదానం వరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిళ్లు, ఎడ్ల బండ్లు, కొమ్ము నృత్యాలతో క్రీడాకారులు, పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో గిరిజన సాంప్రదాయ కొమ్ము నృత్యం, బాణాసంచా పేలుళ్లతో కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుంచి ప్రకాశం స్టేడియం వరకు ర్యాలీ గా వచ్చి, క్రీడాకారులతో స్టేడియంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం దయాకర్ రెడ్డి క్రీడల పతాకావిష్కరణ ఆవిష్కరణ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడాకారుల నుంచి ప్రముఖులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్, మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, వూకంటి గోపాల్ రావు, జెవిఎస్ చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, విజయ బాయ్, యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టియూసి రజాక్, పీతాంబరం, మహిపతి రామలింగం, పెదబాబు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కుమారస్వామి కుటుంబానికి చెక్కు అందజేత



**కొత్తగూడెం, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** గతేడాది జూన్ నెలలో నర్సంపేట వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఎస్ఐ కుమారస్వామి కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ 10,05,000/-(పది లక్షల ఐదు వేల రూపాయలు) నగదును చెక్కు రూపంలో అందజేశారు. డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ విధులు ముగించుకొని వెళుతూ కారు ప్రమాదంలో ఎస్సై కుమారస్వామి గతేడాది మరణించారు. భద్రతా ఇన్సూరెన్స్ విభాగం నుండి మంజూరైన ఇట్టి నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ విధుల నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏవో జయరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్ పాస్ మేళను సద్వినియోగం చేసుకోండి ఎస్సై కిన్నెర రాజశేఖర్



**ములకలపల్లి, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** పోలీస్ శాఖ ఆధ్వర్యం లో మంగళవారం నిర్వహించే దివ్యాంగుల ఉచిత బస్ పాస్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సత్తుపల్లి డిపో ద్వారా అర్హులైన దివ్యాంగులందరికీ 50% రాయితీతో కూడిన బస్సు పాసులను ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ పోర్టు సైజ్ ఫోటో తీసుకొని, ములకలపల్లి ప్రధాన కూడలి వద్ద గల బస్ స్టాండ్ వద్దకు రావాలన్నారు. ఈ బస్సు పాస్ క్యాంపు ఉదయం 9:00 నుండి ప్రారంభమవుతుందని, మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు పాలు వితరణ





**ఆళ్ళపల్లి, అక్టోబర్28, ప్రజాజ్యోతి** రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆళ్లపల్లి, మర్కోడు బస్టాండ్ సెంటర్ల నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్చేసి మిఠాయిలు పంచుకున్నారు అనంతరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాజీ ఎంపిపి పెండకట్ల పాపరావు మహమ్మద్ హతహార్ గొగ్గెల కాంతు తులం ముత్తిలింగం కరకపల్లి సుధాకర్ బూరుగడ్డ నగేష్ ఎస్సి సెల్ నాయకులు నడకతాటి శ్రీను పాయం సత్యనారాయణ కొమరం చంద్రం తెలగాని సందీప్ భతిని శ్రీధర్ భరత్ రవి వీరభద్రచారి ముప్పారపు రాము సుగుణ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు